మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


మంగళవారం TUESDAY 28.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+4+16/12 Pages: 16 +4+16/12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 173 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


**అక్టోబరు 23న ఠాక్రే ఫిర్యాదు**



ALL INDIA CONGRESS COMMITTEE

Manikrao Thakare
Incharge - Telangana

Date : 23rd October, 2023

To,
Chief Election Commissioner,
& His Companion Election Commission of India,
The Election Commission of India,
Nirvachan Sadan,
New Delhi - 110001

fear or favour. We are especially concerned that the ruling party will try to influence the votes of our Dalit brothers and sisters through the threat of withholding the benefits of the scheme from them or from members of their family. In this case too, we would request that the Election Commission step in and ensure that any disbursal under the scheme is done in a fair and timely manner to prevent any unfair effect on the electoral outcome.

We sincerely hope that the Election Commission will take our petition into serious consideration and take all necessary action to ensure that our state of Telangana sees a free and fair election on the 30th of November.


Manikrao Thakare
AICC Incharge - Telangana

1

రైతు బంధు, దళిత బంధుపై చర్యలు తీసుకోవాలంటూ ఎలక్షన్ కమిషన్‌కు ఏఐసీసీ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అక్టోబర్ 23న రాసిన లేఖ

2

**అక్టోబరు 26న ఈసీ ఆదేశం**



I am directed to refer to your letter no. 7022/Elections. A/A1/2023 dated 18.11.2023 on the subject cited above and informing therein commencement of disbursement of Rythu Bandhu assistance for Rabi, 2023 by the Gov... from 24th November, 2023 in compliance with the conditions laid down ... ECI's direction dated 5th October, 2018.

2. The Commission has no objection to disbursement of Rythu B... assistance and has further directed that the DBT under the scheme will not be affected during silence period and poll day in the State.


The Govt. of Telangana be informed, accordingly.

రైతులకు రైతుబంధు సాయం విడుదల చేయవద్దంటూ ఎన్నికల కమిషన్ అక్టోబర్ 26న జారీ చేసిన ఆదేశాలు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఈసీకి సమగ్రంగా జవాబులు పంపించింది. రైతుబంధు విడుదలకు అనుమతివ్వాలని కోరింది.

# రాజకీయం కోసం రైతుపై పగబడ్తరా?

**నవంబర్ 25న రేవంత్ అభ్యంతరం**

4



రైతుబంధు ఎట్లిస్తరు?


- సాగుసాయంపై రేవంత్ మళ్లీ అక్కసు
- ఆపటం విఫలమవడంతో మరో కుట్ర
- ఎన్నికల ముందు ఎలా ఇస్తారని నిలదీత
- బిచ్చమని ఒకసారి, రైతుబంధుతో తాగుతున్నారని మరోమారు వ్యాఖ్యలు
- ఈసీ అనుమతించినా మళ్లీ అడ్డుపుల్లలు
- పీసీసీ అధ్యక్షుడి తీరుపై రైతుల ఆగ్రహం

హైదరాబాద్, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ): రైతుబంధు పథకంపై మొదటి నుంచీ అక్కసు వెళ్లగక్కుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ...

రైతు బంధు పంపిణీకి ఈసీ ఎలా అనుమతిస్తుందంటూ నవంబర్ 25న మీడియాతో మాట్లాడిన పీసీసీ చీఫ్ రేవంత్

**నవంబర్ 26న ఈసీకి రేవంత్!**

5



TELANGANA PRADESH CONGRESS COMMITTEE

A. REVANTH REDDY, MP
PRESIDENT

Date: 26th November, 2023

To
The Hon'ble Chief Election Commissioner,
Nirvachan Sadan, Ashoka Road,
New Delhi – 110 001

I earnestly request you to consider this matter seriously, prevent farmers from undue spending, and ensure the elections are conducted impartially and free from influence. Additionally, there are concerns about targeted ED and IT attacks on Congress leaders, hindering proper campaigning. Despite complaints against leaders of the ruling Bharat Rashtra Samithi and Bharatiya Janata Party for money luring, the Election Commission has not taken any action. These developments have raised doubts among the people of Telangana and our party, eroding faith in the system.

We appeal to you to take stringent action to ensure fair and impartial elections in Telangana.
Thanking You.

Regards


A Revanth Reddy

రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోరుతూ నవంబర్ 26న ఎన్నికల కమిషన్‌కు రేవంత్ రాసినట్టుగా వైరల్ అయిన లేఖ

**నవంబర్ 24న ఈసీ సడలింపు**

3

అక్టోబర్ 5న ఇచ్చిన మార్గదర్శకాలను అనుసరించి నవంబర్ 24న రైతుబంధు పంపిణీ చేసుకోవడానికి అనుమతిస్తూ ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన ఆదేశం.



ELECTION COMMISSION OF INDIA

Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001

Dated: 24th November, 2023

To,
The Chief Electoral Officer
Telangana
Hyderabad

Subject: General Election to the Legislative Assembly of Telangana, 2023 – Implementation of Rythu Bandhu Scheme - Regarding

Sir,

I am directed to refer to your letter no. 7022/Elections. A/A1/2023 dated 18.11.2023 on the subject cited above and informing therein commencement of disbursement of Rythu Bandhu assistance for Rabi, 2023 by the Govt. of Telangana from 24th November, 2023 in compliance with the conditions laid down in the ECI's direction dated 5th October, 2018.

2. The Commission has no objection to disbursement of Rythu Bandhu assistance and has further directed that the DBT under the scheme will not be affected during silence period and poll day in the State.

The Govt. of Telangana be informed, accordingly.

Yours faithfully,

(SANJAY KUMAR)
UNDER SECRETARY

ఎన్నికల ప్రచారం మొదలైనప్పటినుంచే తెలంగాణ రైతును కాంగ్రెస్ టార్గెట్ చేసింది. రాష్ట్ర రైతాంగం బీఆర్‌ఎస్ పక్షానే ఉన్నదన్న కసి, పగ!

అందుకే కేసీఆర్‌ను కొట్టాలంటే ముందు రైతును కొట్టాలని చూస్తున్నది.

పదేండ్లలో తెలంగాణలో వచ్చిన సాగువిప్లవంతో రైతు సంతోషంగా ఉన్నాడు. వ్యవసాయం కళకళలాడుతున్నది. 24గంటల నిరంతరాయ ఉచిత విద్యుత్తు, రైతుబంధు పెట్టుబడి సాయం, రైతుబీమాతో భరోసా, ధరణితో భూములకు భద్రత, క్షణాల్లో రిజిస్ట్రేషన్, రెవెన్యూ ప్రక్షాళన, చెరువుల పునరుద్ధరణ, సకాలంలో నాణ్యమైన విత్తనాలు, నకిలీ సీడ్స్‌పై పీడీ, అందుబాటులోకి ఎరువులు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, కాళేశ్వరం-పాలమూరు నిర్మాణం, పంటపొలాలకు నీళ్లు, ధాన్యం కొనుగోళ్లు, కల్లాల నిర్మాణం.. ఒక్కటేమిటి, రైతు కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంతో చేసింది.

అదే కాంగ్రెస్ భయం.. అందుకే అరచేతిని అడ్డుపెట్టాలని చూస్తున్నది!

కేసీఆర్ ప్రభుత్వం సాగు బలోపేతానికి, రైతు సంక్షేమానికి అంకితమైంది. ఫలితంగా తెలంగాణ దేశానికి అన్నంగిన్నెగా మారింది. తెలంగాణ సేద్యపు అద్భుతాలు అంతర్జాతీయ యవనికపై ఆవిష్కృతమయ్యాయి.

అదే కాంగ్రెస్ భయం.. తెలంగాణ పరుగుకు మోకాలడ్డాలని ప్రయత్నిస్తున్నది!


తెలంగాణ గుండెపై దెబ్బకొట్టేందుకు 2 నెలలుగా కాంగ్రెస్ గులేర్ పట్టుకుని తిరుగుతున్నది. మొదట 3గంటల కరెంటన్నారు. 10హెచ్‌పీలు మోటర్లన్నారు. ధరణి దుబారా అన్నారు. రైతుబంధు సాయం ఆపాలని ఫిర్యాదు చేశారు. ఈసీ అనుమతిస్తే.. మళ్లీ అడ్డుకున్నారు. రైతు నోటికాడ బుక్కను ఎత్తగొట్టారు.

కానీ ఒక్కటి మాత్రం నిజం!

రైతుబంధును ఆపగలరేమో కానీ రైతుబాంధవుడిని ఆపగలరా?

ఔర్ ఏక్ ధక్కా.. అంతే!

**నవంబర్ 27న ఈసీ నిలిపివేత**



ELECTION COMMISSION OF INDIA

Nirvachan Sadan, Ashoka Road, New Delhi-110001

No. 437/TEL-LA/SOU3/2023 Dated 27.11.2023

To
The Chief Electoral Officer,
Telangana,
Hyderabad.

Subject: General Election to the Legislative Assembly of Telangana, 2023 – Stoppage of Rythu Bandhu Scheme – Violation of MCC and allied conditions- Regarding

6. In the context as above of clear violation of Model Code of Conduct and conditions laid down while granting 'no objection', the Commission has directed that the permission granted vide its letter of even no dated 25th November, 2023 for disbursement of Rabi season instalment under the ongoing Rythu Bandhu scheme during currency of MCC, shall stand withdrawn immediately and there shall be no disbursement under the Scheme till the Model Code of Conduct in the State of Telangana ceases to apply in all its form. The Commission decision shall immediately be conveyed to the Govt. of Telangana and compliance report taken and submitted to the Commission by 15:00 Hours on 27th November, 2023.

6

రైతు బంధు పంపిణీకి ఇచ్చిన అనుమతిని రద్దు చేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ నవంబర్ 27న జారీ చేసిన ఆదేశం



సోమవారం అందోల్‌లో జరిగిన ప్రజాఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన ప్రజలు. అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్

# రైతుబంధు నిలిపివేత

## రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నికల సంఘం ఆదేశాలు

- కాంగ్రెస్ ఫిర్యాదుతోనే ఆగినట్టు ప్రచారం
- ఈసీకి పీసీసీ నేత రాసిన లేఖ వైరల్
- అనుమతినిచ్చి మళ్లీ నిలిపివేయడం సరికాదు
- రాజకీయాల కోసం రైతుల్ని ఇబ్బంది పెట్టొద్దు
- పీఎం కిసాన్ పథకం అమలవుతున్నది కదా!
- రైతుబంధుకు మాత్రం నిబంధనలెందుకు?
- ఈసీ తన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలి
- సీఈవో వికాస్‌రాజ్‌కు బీఆర్‌ఎస్ విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబర్ 27 (నమస్తే తెలంగాణ): రైతులకు పెట్టుబడి సాయం కింద రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రైతు బంధు పథకాన్ని నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. యాసంగి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు పెట్టుబడి సాయం అందించాలని, గత ఐదేండ్లుగా అమలులో ఉన్న పథకాన్ని ఎన్నికల నేపథ్యంలో నిలిపివేయరాదంటూ రాష్ట్ర

› 5వ పేజీలో



# రైతన్న నోట్లో మట్టికొడ్తరా?

- ఎట్లనన్న చేసి గెలవాలని కాంగ్రెస్ లంగతనం చేస్తున్నది
- కాంగ్రెస్ కార్యకర్తలు కూడా మనసుపెట్టి ఆలోచించాలె
- రైతులై ఉండీ.. దాన్ని నమ్మితే మీ కొంపలూ కొల్లారమే
- అదేమైనా కొత్త స్కీమా? ఇప్పటికి ఆరేండ్లు ఇచ్చినం
- రైతుకు సాయం అందకుండా ఎన్నిరోజులు ఆపుతరు?
- డిసెంబర్ 3వ తేదీదాకనే దుష్ట కాంగ్రెస్ ఆటలు
- ఆ తర్వాత బాజాప్త రైతుల ఖాతాలో వేసుకుందాం
- ఫస్ట్ క్యాబినెట్‌లోనే అసైన్డ్‌భూములకు పట్టాల నిర్ణయం
- మన ఉద్యోగులకు మళ్లీ మంచి పీఆర్సీ ఇచ్చుకుందాం
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పాలనను బేరీజు వేయండి
- చావుల ఇందిరమ్మ రాజ్యమా? పంటల బీఆర్‌ఎస్సా?
- పొరపాటు చేస్తే పదేండ్ల కష్టం బూడిదలో పన్నీరైతది
- ప్రజాఆశీర్వాద సభల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు

› 2

## పట్టుబట్టి రైతుల నోటికాడి బుక్కను ఎత్తగొడ్తరా?

### కాంగ్రెస్ షికాయత్ చేసి రైతుబంధు ఆపింది: కేసీఆర్

కాంగ్రెసోళ్ల గోస, బాధ పాపం.. అట్లనన్న గెలుస్తమేమో.. ఇట్లనన్న గెలుస్తమేమో లంగతనం చేస్తున్నరు. మొదట దరఖాస్తు పెట్టి రైతుబంధు పడకుండా ఆపిండ్రు. రైతులకు ఇబ్బంది అయితదని అడిగితే ఎలక్షన్ కమిషన్ ఒక్కరోజు వేసేందుకు పర్మిషన్ ఇచ్చింది. మళ్లా కాంగ్రెస్ రాష్ట్ర వైస్‌ప్రెసిడెంట్ మొన్న మళ్లొక దరఖాస్తు ఇచ్చిండు. రేపు రైతులకు రాబోయే పైసల్ని కాంగ్రెస్ మళ్లా ఆపింది.

కాంగ్రెస్‌లో కూడా రైతుబంధు తీసుకొనే నాయకులు ఉన్నరు, కార్యకర్తలున్నరు. మీకేమైనా సిగ్గూ, మానం ఉన్నదా? అని నేను అడుగుతున్నా. రైతుల నోటికాడ బుక్క ఎత్తగొడుతున్న కాంగ్రెస్‌కు ఎట్ల సపోర్ట్ చేస్తున్నరు? ధరణి తీసేస్తం.. కరెంటు 3 గంటలే ఇస్తం.. అని చెప్తున్న కాంగ్రెస్‌లో ఎట్ల ఉంటున్నరు? రేపు రైతుబంధు ఎత్తేస్తే మీ కొంపలు కూడా ఆరిపోతయి గదా? ఇయ్యాల కాంగ్రెస్ అని తిరుగుతున్నవ్.. రేపు పొద్దుగాల నీ కొంప కూడా కొల్లారం కాదా? తెలిసీ తిరుగుతున్నవంటే నువ్వు రైతువేనా? ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త గుండె మీద చెయ్యేసుకొని ఆలోచించాలె.

- షాద్‌నగర్ సభలో సీఎం కేసీఆర్

# ధరణి రద్దుతో మళ్లీ రాతయుగమే

- పంచాయితీల కాలం.. పట్వారీల రాజ్యం
- ప్రస్తుతం భూరికార్డులన్నీ ఆన్‌లైన్‌లోనే..
- పోర్టల్‌ను తీసేస్తే మళ్లీ పాత, రోత రోజులే
- రైతు మెడకు కాంగ్రెస్ 'కౌలు' దూలం
- భూమిపై చిక్కుముడి.. ప్రతి రైతుకు సమస్యే
- గెట్లకాడ కొట్లాటలు.. అధికారులకు లంచాలు
- రైతుబంధు కట్.. కొనుగోళ్లకు రాం రాం

ధరణి

› IV

'మేం అధికారంలోకి వస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం'.. ఏ రాజకీయ పార్టీ అయినా చెప్పేది ఇదే. కాంగ్రెస్ మాత్రం ఇందుకు పూర్తిగా విరుద్ధం. తాము వస్తే రాష్ట్రాన్ని దశాబ్దాల వెనక్కి నెట్టేస్తామని ప్రచారం చేసుకుంటున్నది. 24 గంటల ఉచిత కరెంటు స్థానంలో మూడు గంటల కరెంటిస్తామని, మంచిగున్న ధరణిని ఎత్తేసి ఏండ్లనాటి పట్వారీ వ్యవస్థ తెస్తామని చెప్తూ రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నది. మంచిగ ఉన్నదాన్ని తీసుడెందుకో, కొత్తదాన్ని పెట్టుడెందుకో అర్థంకాక రైతులు తలలు పట్టుకున్నారు. మీరొద్దు.. మీ పాలన వద్దంటూ ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారు. తమ జోలికి వస్తే బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నారు.

# కర్ణాటక సర్కారుపై ఈసీ సీరియస్

- కోడ్ ఉల్లంఘించి తెలంగాణలో ప్రకటనలా?
- నేటి సాయంత్రం 5లోగా వివరణ ఇవ్వండి
- పౌరసంబంధాల ఇన్‌చార్జి కార్యదర్శిపై ఎందుకు చర్య తీసుకోకూడదో సమాధానం ఇవ్వాలని ఆదేశం

› 8

## కాంగ్రెస్ కాటుకు.. కరెంటు కటకటకు..

# 8,198 రైతుల బలి

అర్ధరాత్రి విద్యుత్తుతో రోజుకు ముగ్గురు

- నాటి కాంగ్రెస్ పాలకుల అసమర్థ నిర్వాకమిది
- చీకట్లో యమపాశాలుగా విద్యుత్తు తీగలు
- నేడు 24 గంటల కరెంట్‌తో అన్నదాతల నిశ్చింత
- పగటిపూటే పొలానికి నీళ్లు పెడుతున్న రైతులు

› 4